
APTEL/25/A2326


# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ గురువారం 19-03-2026 సంపుటి : 1 సంచిక : 187 ఎడిటర్ : కుమార్ పేజీలు : 4 వెల రు : 4/-

Ongole I Srikakulam I Vizianagarm I Visakhapatnam I Rajahmundry I Kakinada I Elugu I Vijayawada I Guntur I Kurnool I Kadapa I Chittore I Warangal I Srikakulam I Hyderabad I Mehabubanagar



# కోకో పంట అభివృద్ధికి అనుకూలమైన పరిస్థితులు

**– ఉత్పత్తి పెంచాలన్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**



నాణ్యమైన కోకో ఉత్పత్తికి రైతులు చర్యలు తీసుకుని, తద్వారా అధిక ధరలను పొందాలని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ చెప్పారు. పెదవేగి మండలం దుగ్గిరాల లో ఉద్యానవస శాఖ ఆధ్వర్యంలో బుధవారం కోకో మినిమల్ ప్రాసెసింగ్ పథకంలో గుర్తించబడిన దెందులూరు, పెదపాడు, పెదవేగి రైతులకు కోకో గింజల నాణ్యతా ప్రమాణాలు పాటించుటకు ఉపయోగపడే ప్లాస్టిక్ టీలు, పాలీ షీట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కోకో రైతులు నాణ్యమైన కోకో గింజల ఉత్పత్తికి ప్రాధాన్యత ఇవ్వాలని, దీనివల్ల కోకో పంటకు మంచి ధర లభిస్తున్నదన్నారు. కోకో రైతులు ప్లాస్టిక్ ట్రైలను, పిట్లను పిట్లను కొనుగోలు చేసుకుని ఆ బిల్లులను వారి (గ్రామ రైతు సేవ కేంద్రంలో అంద జేసిన యెడల వారికి కూడా 35% రాయితీని ప్రభుత్వం అందిస్తుందని, ఈ అవకాశాన్ని కోకో రైతులు సద్వినియోగం చేసుకుని నాణ్యమైన కోకో ను పండించాలన్నారు. ఉజ్ఞాన శాఖ జిల్లా అధికాం షాజా నాయక్ వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ ట్రీలు, షీట్ల తో పాటు లేదా కోకో గింజలు మగ్గా పెట్టుటకు చెక్క పెట్టెలను, చెక్క బల్లలను తయారుచేయించుకున్న రైతులు కూడా బిల్లులను అందజేసిన రాయితీ సొమ్మును అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దెందులూరు నియోజకవర్గ కార్తకర్తలు, ప్రజాప్రతినిధిలు, అభ్యుదయ రైతులు, ఉద్యాన శాఖ సిబ్బంది పాల్గొనియున్నారు,ఉద్యాన సహాయ సంచాలకులు ఖ. సంతోష్ , మండల ఉద్యాన అధికారి. వీ. రత్నమాల, సిబ్బంది . కరణ్, దెందులూరు నియోజక వర్ణ గ్రామ రైతు సేవ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఉచిత మెగా వైద్య శిబిరం



కుకునూరు మండల లో జంగారెడ్డిగూడెం సాయి స్ఫూర్తి మల్టీస్పెషాలటీ హాస్పిటల్ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరం వారిచే నిర్వహించబడినది కుక్కునూరు మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు (నాగు) , జనసేన మండల అధ్యక్షులు ములిసెట్టి యుగంధర్ కుక్కునూరు వీ=ా ఆఫీసు దగ్గర ప్రారంభించారు ఈ ఉచిత మెడికల్ క్యాంపు నందు అన్ని విభాగాలు కి చెందిన వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు కుకునూరు తహసీల్దార్ రమేష్ బాబు మరియు మండల ఏవో పి ఆర్ డి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ కూటమి నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది పైగా మండల ప్రజలు పాల్గొన్నారు.

# కౌమార దశలో బాలికలు జాగ్రత్తగా ఉండాలి - సిడిపిఓ శాంతి దుర్గ



కౌమార దశలో బాలికలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని శ్రీకాళహస్తి సిడిపిఓ శాంతి దుర్గ సూచించారు. ఐసిడిఎస్ శ్రీకాళహస్తి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బీవీ పురం గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కౌమార దశలో గర్భం దాల్చడం వల్ల కలిగే దుష్పరిణామాలపై ఆమె వివరించారు. తక్కువ బరువుతో పిల్లలు పుట్టడం, శారీరక మరియు మానసిక ఎదుగుదల ఇతరులతో పోలిస్తే తగ్గిపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. ముఖ్యంగా బాల్యవివాహాలే దీనికి ప్రధాన కారణమని, వాటిని పూర్తిగా అరికట్టాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. బాల్యవివాహాలు జరిగితే బాలికల విద్య, ఆర్థిక మరియు మానసిక వికాసం దెబ్బతింటుందని, వారి హక్కులు కూడా కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బాల్యవివాహాలను నిరోధించడం ద్వారా కౌమార దశలో గర్భధారణ సమస్యలను, తక్కువ బరువుతో పిల్లలు పుట్టడం వంటి సమస్యలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీవీపురం, గొల్లపల్లి, రామానుజపల్లి, కుంటిపూడి గ్రామాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, సచివాలయ సిబ్బంది, అలాగే విద్యాశాఖకు చెందిన బీవీపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలికలు ఆరోగ్యం, విద్య మరియు భవిష్యత్తు పట్ల జాగ్రత్తగా ఉండాలని సిడిపిఓ శాంతి దుర్గ సూచించారు.

# దివ్యాంగులు సంక్షేమానికి మైలురాయిగా "దివ్యాంగ శక్తి" పథకం

**– "దివ్యాంగ శక్తి" పథకం ద్వారా ఆర్థిక, సామాజిక పరమైన సహాయాన్ని దివ్యాంగులకు అందించడమే ప్రధాన ఉద్దేశం**

**– దెందులూరు మండలం సత్యనారాయణపురం నుండి ఏలూరు ఏపిఎస్ ఆర్టీసీ డిపో వరకు సాధారణ బస్సులో దివ్యాంగులతో కలిసి ప్రయాణం చేసి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి.**



దెందులూరు మండలం సత్యనారాయణపురంలో బుధవారం "దివ్యాంగ శక్తి" దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్య పథకాన్ని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి లాంఛనంగా ప్రారంభించారు. దెందులూరు మండలం సత్యనారాయణపురం నుండి ఏలూరు ఏపీఎస్ ఆర్టీసీ డిపో వరకు సాధారణ ఆర్టీసీ బస్సులో దివ్యాంగులుతో ప్రయాణం చేశారు. జిల్లా కలెక్టరు టికెట్టు ఇష్యూ మిషన్ నొక్కి జీరో బస్సు టికెట్లను స్వయంగా దివ్యాంగులకు అందజేశారు. జిల్లా కలెక్టరు స్వయంగా జీరో టికెట్టు ఇవ్వటంతో దివ్యాంగులు అందరూ ఆనందంతో చప్పట్లు కొడుతూ ఆనందం వ్యక్తం చేశారు. దివ్యాంగులు కుటుంబ సభ్యులు ఆరోగ్య, తదితర వివరాలను జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. మీ పిల్లలను బాగా చదివించుకుని ఐఎఎస్, ఐపియస్ ఉన్నత స్థాయి చదువులు చదివించుకుని వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వెయ్యాలని అన్నారు. జిల్లా కలెక్టరుతో బస్సులో ప్రయాణం చేసే అవకాశం కలిగిందని ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని దివ్యాంగులు జిల్లా కలెక్టరుకు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టరుతో సెల్ఫీలు, గ్రూపు ఫోటోలు దిగారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ దివ్యాంగులు సాధికారతను లక్ష్యంగా పెట్టుకుని రూపొందించిన "దివ్యాంగ శక్తి" పథకాన్ని దివ్యాంగులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు ఆర్థిక, సామాజిక పరమైన సహాయాన్ని అందించడమే ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. దివ్యాంగులు సమాజంలో సమాన అవకాశాలు పొందేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని తెలిపారు. ఈ పథకం వలన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, శిక్షణ కార్యక్రమాలు, స్వయం ఉపాధి, బంధుమిత్రులు శుభ,తదితర కార్యక్రమాల్లో పాల్గొనుటకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చెయ్యవచ్చునని అన్నారు. అలాగే దివ్యాంగులు తమ ప్రతిభను చాటుకునే వేదికలను సృష్టించడం, వారి జీవన ప్రమాణాలను మరింత మెరుగుపరచడం ఈ పథకం లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు సాధికారతకు ప్రాధాన్యత నిస్తూ ఉగాది కానుకగా దివ్యాంగ శక్తి పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. ఈ పథకం ద్వారా దివ్యాంగులకు ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ, వారి ఆత్మగౌరవాన్ని మరింత పెంపొందించడం లక్ష్యమని అన్నారు. సామాజిక, సమానత్వం కల్పించడం దివ్యాంగ శక్తి యొక్క ముఖ్యఉద్దేశ్యం అని తెలిపారు. ఉచిత ప్రయాణం 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్నవారికి ఏపీఎస్ ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయవచ్చునని తెలిపారు. దివ్యాంగులు వెంట సహాయకునిగా ప్రయాణించే ఒక్కరికి బస్సు ఛార్జీలో 50 శాతం రాయితీ వర్తిస్తుంది తెలిపారు. దివ్యాంగులకు ప్రయోజనం చేకూరనుందని, దివ్యాంగులు సమాజంలో ఎవ్వరికీ తీసిపోకుండా గౌరవంగా జీవించేలా చేయడమే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పమని జిల్లా కలెక్టరు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి యస్ కె.షబ్నమ్, తహశీల్దారు బత్తుల సుమతి, ఆర్టీసీ పిఆర్వో కె.యల్.వి. నరసింహం, జిల్లా దివ్యాంగులు సంక్షేమ సంఘం (ఏడియస్ యస్) ప్రెసిడెంటు మామిడిపల్లి నాగభూషణం, జిల్లా దివ్యాంగులు ఎంప్లాయిస్ ప్రెసిడెంటు జి.డి.వి. యస్.వీరభద్రరావు, దివ్యాంగులు నాయకులు, ఆర్టీసీ బస్సు డ్రైవరు యం.రాజు, కండక్టరు జి.శ్రీనివాసు, దివ్యాంగులు వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టాలి

మత్తుపదార్థాల వినియోగాన్ని అరికట్టడమే కాకుండా వ్యసనపరులను తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం గట్టి చర్యలు చేపడుతోంది. అందులో భాగంగానే, బుధవారం రాష్ట్ర ఈగల్ సెల్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆకే. రవికృష్ణ నూజివీడు లోని 'బోస్కో డీ–అడిక్షన్ సెంటర్'ను సందర్శించారు. ఈ పర్యటనలో ఐజితో పాటు పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. డీ–అడిక్షన్ సెంటర్‌లోని సౌకర్యాలను పరిశీలించిన అనంతరం ఐజి మాట్లాడుతూ మత్తు పదార్థాల నిర్మూలనలో పునరావాస కేంద్రాల ప్రాము ఖ్యతను వివరించారు మత్తు పదార్థాలకు బానిసలైన వ్యక్తులు కేవలం బాధితులు మాత్రమేనని, వారిని సరైన కౌన్సెలింగ్ మరియు చికిత్స ద్వారా మళ్ళీ సమాజంలో బాధ్యతా యుతమైన పౌరులుగా మార్చవచ్చని పేర్కొ న్నారు. వ్యసనం నుండి బయటపడాలనుకునే వారికి బోస్కో డీ–అడిక్షన్ సెంటర్ ఒక వరమని, ఇక్కడ అందించే వసతులు మరియు మానసిక పరివర్తన పద్ధతులు ఎంతో అభినందనీయమని కొనియాడారు. మాదక ద్రవ్యాల సరఫరాను అరికట్టడంతో పాటు, బాధితులకు విముక్తి కలిగించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుం టుందని భరోసా ఇచ్చారు. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించబడును. ఈ ఆపరేషన్లలో భాగంగా డ్రగ్ డిటెక్షన్ కిట్స్ ఉపయోగించి గంజాయి వంటి మాదకద్రవ్యాలను వినియోగిస్తున్న వ్యక్తులను గుర్తించి, అక్కడికక్కడే తనిఖీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్టు చేయబడును. కావున ఇటువంటి అలవాట్లు ఉన్నవారు ముందుగానే డ్రగ్స్‌కు దూరంగా ఉండి, తమ భవిష్యత్తుతో పాటు రాష్ట్ర,దేశ భవిష్యత్తును కాపాడటంలో భాగస్వాములు కావలసిందిగా కోరడమైనదని తెలిపారు. అలాగే, డ్రగ్స్‌కు సంబంధించిన ఏవైనా సమాచారం తెలిసిన వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 కు తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి చేయడమైనది. ఎవరైనా యువత లేదా వ్యక్తులు మత్తులో చిక్కు కున్నట్లు గుర్తిస్తే, భయపడ కుండా ఇటువంటి పునరా వాస కేంద్రాలను ఆశ్రయించి వారి జీవితాలను కాపాడు కోవాలని కోరారు. ఈ పర్యటన ద్వారా మత్తు రహిత సమాజం కోసం పోలీస్ యంత్రాంగం,పునరావాస కేంద్రాలు సమ న్వయంతో పనిచేయా ల్సిన అవసరాన్ని ఐజి నొక్కి చెప్పారు. సెంటర్ నిర్వా హకులకు మరియు సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, బాధితుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని తెలియ చేశారు .అదనపు ఎస్పీ, అడ్మిన్, ఏలూరు ఎన్. సూర్య చంద్రరావు , డిఎస్పి, నూజివీడు కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ శ్రీ కె. రామకృష్ణ గారు రూరల్ ఇన్స్పెక్టర్ మరియు రూరల్ ఎస్సైలు జ్యోతిబాసు, లక్ష్మీ బాబు, ముసునూరు ఎస్సై చిరంజీవి, ఈగల్ టీమ్ ఆర్.ఎస్.ఐ ఉదయ భాస్కర్ తదితర పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# తెదేపా మరియూ జనసేన మధ్య వివాదం లో భాజపా ప్రవేశం

ఈ రోజు ది. 18-03-2026 బుధవారం భారతీయ జనతా పార్టీ పల్నాడు జిలా అధ్యక్షులు శ్రీ ఏలూరి శశి కుమార్ అధ్యక్షత న మీడియా మరియు సోషల్ మీడియా మిత్రుల తో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భం గా జిల్లా అధ్యక్షులు శ్రీ శశి కుమార్ మాట్లాడుతూ నరసరావుపేట నియోజకవర్గ పరిధి లో గడిచిన రెండు రోజులుగా మీడియా మరియూ సోషల్ మీడియాలో విస్తృతం గా ప్రచారం అవుతున్న తెదేపా మరియూ జనసేన మధ్య వివాదం లో భాజపా ప్రవేశం అంటూ వార్తలు వస్తున్న నేపథ్యం లో , జరిగిన సంఘటన ను పరిశీలించిన పిదప , సదరు అంశం పై మీడియా మరియు సోషల్ మీడియా వేదిక ద్వారా వివరణ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాం . రెండు రోజుల క్రితం ఒక సామాజిక వర్గ సమావేశం లో రంగిశెట్టి రామకృష్ణ జనసేన నాయకులపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ఏవైతే ఉన్నాయో పూర్తి గా వారి వ్యక్తిగతం అని , భారతీయ జనతా పార్టీ వ్యాఖ్యలు గా తీసుకోవాల్సిన అవసరం లేదు అని , కూటమి లోని మూడు పార్టీ లు ఎంతో సమన్వయం తో ముందుకు సాగుతున్నాం అని , భవిష్యత్తు లో కూడా ఇదే విధమైన సహకారం తో ముందు కు వెళ్తాం అని తెలియజేస్తున్నాం .భారతీయ జనతా పార్టీ లో ఎన్నికల అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ కన్వీనర్ (ఇన్ ఛార్జ్) వ్యవస్థ రద్దు చేయబడింది అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ాంచీ మాధవ్ తెలియజేసిన నేపథ్యం లో కొత్త ఇన్చార్జ్ ల నియామకం జరిగే వరకు జిల్లా బాధ్యులు సమన్వయం చేసేదరని తెలియజేస్తున్నాం. ఈ సమావేశం లో భారతీయ జనతా పార్టీ నేషనల్ కౌన్సిల్ మెంబర్ శ్రీ వల్లెపు కృపారావు , నరసరావుపేట పార్లమెంట్ మాజీ సంయోజక్ శ్రీ చిరుమామిళ్ల ఆదినారాయణ , పల్నాడు జిల్లా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ గుడిపల్లి కృష్ణ మోహన్ శర్మ , జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ ఇత్తడి కిరణ్ , రూరల మండల అధ్యక్షులు శ్రీ పొందుగల వెంకటేశ్వర్లు , పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీ సీతారాం ,పట్టణ ఉపాధ్యక్షులు శ్రీ భాష తదితరులు పాల్గొన్నారు



# దివ్యాంగులతో జిల్లా కలెక్టరు సహపంక్తి భోజనం

**- మీతో కలిసి ప్రయాణం, భోజనం చేసే అదృష్టం కలిగిందని జిల్లా కలెక్టరుకు కృతజ్ఞతలు తెలిపిన దివ్యాంగులు.**
**- మీతో గడపడం ఎంతో సంతోషాన్ని, సంతృప్తి కలిగించిందని తెలిపిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి.**



జిల్లా కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం "దివ్యాంగ శక్తి" పథకం ప్రారంభించిన అనంతరం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి దివ్యాంగులతో కలసి సహపంక్తి భోజనాన్ని చేశారు. భోజనం చేస్తూ దివ్యాంగులకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగులకు నోటు బుక్కులను జిల్లా కలెక్టరు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ అర్హులు అయిన దివ్యాంగులు అందరికీ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తామని అన్నారు. జిల్లాలో దివ్యంగులకు కేటాయించిన బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సదరన్ క్యాంపులను క్రమం తప్పకుండా నిర్వహించి అర్హులు అయిన వారికి గుర్తించి సదరన్ సర్టిఫికెట్స్ అందచేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తామని తెలిపారు. దివ్యాంగులు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సక్రమంగా చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుత సంవత్సరం దివ్యాంగులు సంక్షేమం కోసం అందరూ సమిష్టిగా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సమాజంలో సమాన అవకాశాలు కల్పించి, సమాజంలో గౌరవంగా జీవించేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, జిల్లా దివ్యాంగులు సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి.రామ్ కుమార్, ఏవో యన్.వి. నాంచారయ్య, జిల్లా దివ్యాంగులు సంక్షేమ సంఘం (ఏడియస్ యస్) ప్రెసిడెంటు మామిడిపల్లి నాగభూషణం, జిల్లా దివ్యాంగులు ఎంప్లాయిస్ ప్రెసిడెంటు జి.డి.వి.యస్. వీరభద్రరావు, దివ్యాంగులు నాయకులు, దివ్యాంగులు వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధార్థ పాఠశాలలో ఉగాది, రంజాన్ పండుగ వేడుకలు



శ్రీకాళహస్తి పట్టణం లో సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు బుధవారం ముందస్తు ఉగాది,రంజాన్ వేడుకలను విద్యార్థులతో కలసి ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ తెలుగుదనం ఉట్టిపడేలా చక్కటి వస్త్రధారణతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ ముస్లిం భాయి భాయి అనే నినాదంతో బ్రాహ్మణులు, ముస్లింలు ఒకరికొకరు ఉగాది,రంజాన్ పండుగల శుభాకాంక్షలు చెప్పుకునే సన్నివేశాన్ని విద్యార్థులు చక్కగా ప్రదర్శించి అలరించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ అందరికీ ముందస్తుగా ఉగాది, రంజాన్ పండుగల శుభాకాంక్షలు తెలియజేస్తూ మన భారతదేశంలో అన్ని మతాలు ఒక్కటే అని,అందరూ కలిసిమెలిసి సమాజంలో జీవించాలని ఆయన తెలియజేశారు. ఒకరికొకరు సహాయ సహకారాలను అందించుకుంటూ సోదరభావంతో విద్యార్థులందరూ జీవితాన్ని కొనసాగించాలని ఆయన తెలియజేశారు. అనంతరం ఉగాది పచ్చడి, అష్ (గంజి ) ఒకరికి ఒకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధనా సిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బొర్రంపాలెం సర్పంచ్‌కు 'జిల్లా కలెక్టర్' షాక్:

**- రూ. 25.94 లక్షల నిధుల స్వాహాపై కొరడా!**
**- నిధుల దుర్వినియోగంపై జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సీరియస్**
**- 15 రోజుల్లోగా సొమ్ము కట్టాల్సిందే.. లేదంటే కఠిన చర్యలు తప్పవు**
**- సామాజిక కార్యకర్త గుండె పాండురంగ పోరాట ఫలితం!**



ప్రజల సొమ్మును కక్కుర్తి పడి తింటే అధికారులు ఊరుకోరని ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మరోసారి నిరూపించారు. ఏలూరు జిల్లా టీ నరసాపురం మండలం బొర్రంపాలెం గ్రామ పంచాయతీలో సాగిన నిధుల అక్రమ దందాపై జిల్లా యంత్రాంగం ఉక్కుపాదం మోపింది. రూ. 25,94,268/-లను (అక్షరాలా పాతిక లక్షల తొంభై నాలుగు వేల పైచిలుకు) నిబంధనలకు విరుద్ధంగా దుర్వినియోగం చేసిన సర్పంచ్ కె. వెంకటేశ్వరమ్మ నుండి ఆ మొత్తాన్ని తక్షణమే రికవరీ చేయాలని కలెక్టర్ సంచలన ఆదేశాలు జారీ చేశారు. గతంలోనే ఈ సర్పంచ్ అక్రమాలపై విచారణ జరిపి 6 నెలల పాటు 'చెక్ పవర్' రద్దు చేస్తూ అధికారులు శిక్ష విధించారు. అయినప్పటికీ, స్వాహా చేసిన సొమ్మును రికవరీ చేయడంలో జాప్యం జరుగుతుండటంతో, బాధితుడు గుండె పాండురంగ నిరంతరం అధికారులను వెంటాడారు. జనవరి 09వ తేదీన ీా+ా ద్వారా ఆయన చేసిన ఫిర్యాదుతో అధికార యంత్రాంగం కదిలింది. ఏపీ పంచాయతీ రాజ్ యాక్ట్-1994 ప్రకారం సర్పంచ్‌ను బాధ్యురాలిగా నిర్ధారిస్తూ కలెక్టర్ కార్యాలయం (పి.ఆర్. ఓ, సి, జి ఎస్ నెం: జు-8701/ఏ8/2024) ఉత్తర్వులు వెలువరించింది. ?మార్చి 14న సర్పంచ్‌కు పంపిన నోటీసులో అధికారులు స్పష్టమైన గడువు విధించారు. 15 రోజుల లోపు దుర్వినియోగం చేసిన రూ. 25.94 లక్షలను తిరిగి గ్రామ పంచాయతీ ఖాతాలో జమ చేయాలని ఆదేశించారు. ఒకవేళ నిర్ణీత సమయం దాటితే, ఆ నిధుల రికవరీ కోసం మరింత కఠినమైన చర్యలు (తదుపరి చట్టపరమైన చర్యలు) తీసుకోవడం జరుగుతుందని ఎండార్స్‌మెంట్ ద్వారా అధికారులు హెచ్చరించారు. ?సర్పంచ్ పీఠంపై ఉండి గ్రామాభివృద్ధికి పాటుపడాల్సింది పోయి, పంచాయతీ నిధులను సొంతానికి వాడుకోవడంపై స్థానిక ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ తీసుకున్న ఈ నిర్ణయం అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెట్టిస్తోంది. తక్షణమే ఆ సొమ్మును రికవరీ చేసి, గ్రామంలో ఆగిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.
5

# రసవత్తరంగా మారిన శ్రీకాళహస్తి అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ఎన్నికలు



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ఎన్నికలలో ప్రెసిడెంట్ గా నామినేషన్ దాఖలు చేసిన సీనియర్ అడ్వకేట్ ఆరంభాకంముని ప్రసాద్ పోటీ చేయగా అధ్యక్ష స్థానానికి ముగ్గురు పోటీ చేస్తున్నారు. సెక్రటరీ స్థానానికి ముత్యాల తులసీరామ్ , వెంకట రమణయ్య పోటీ చేయగా వైస్ ప్రెసిడెంట్, సభ్యులుగా ముగ్గురు, లేడీ రిప్రజెంటేటివ్ ఇతర పదవులు ఏకగ్రీవమైనట్లు తెలుస్తున్నది. ఈనెల 19వ తేదీన నామినేషన్ ఉందని, ఎన్నికలు మార్చి 27వ తేదీన జరుగుతాయని ఎన్నికల అధికారులు అరుణ్ కుమార్, బాలాజీలు తెలియజేశారు.

# దివ్యాంగ సంక్షేమానికి మరో అడుగు 'దివ్యాంగ శక్తి' ప్రారంభం



శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోలో కూటమి ప్రభుత్వం చేపట్టిన 'దివ్యాంగ శక్తి' పథకాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్‌డీఓ భాను ప్రకాష్ మరియు కూటమి నాయకులు మాట్లాడుతూ పథకం ద్వారా దివ్యాంగులకు రవాణా సౌకర్యం సులభతరం అవుతుందని తెలిపారు. అనంతరం బృందమ్మ బస్సులో ప్రయాణిస్తూ దివ్యాంగులతో మాట్లాడి, వారికి అందుతున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, శ్రీకాళహస్తీశ్వర ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, తొట్టంబేడు ఇన్‌చార్జ్ మునిరాజు నాయుడు, పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి నారాయణ పాఠశాలలో ఉగాది రంజాన్ వేడుకలు







మతసౌహార్దానికి ప్రతీకగా శ్రీకాళహస్తి నారాయణ పాఠశాలలో ఉగాది మరియు రంజాన్ పండుగలను కలిపి ప్రత్యేకంగా నిర్వహించారు. ఆధునిక కాలంలో పిల్లలకు సంప్రదాయాలు, పరస్పర గౌరవం గురించి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులందరినీ సాంప్రదాయ దుస్తులతో హాజరుకావాలని పాఠశాల యాజమాన్యం సూచించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపిస్తూ అలంకరించబడింది. ఉపాధ్యాయులు ఉగాది పండుగ విశిష్టత, ఉగాది పచ్చడి ప్రాముఖ్యతను వివరించగా, రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్ష, ఇఫ్తార్ ప్రాముఖ్యత, ముస్లిం సాంప్రదాయాలను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించారు. రెండు పండుగలలోనూ ఉన్న సారాంశం ప్రేమ, సహనం, పంచుకోవడం, సౌభ్రాతృత్వం గురించి ప్రత్యేకంగా తెలియజేశారు. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా వినడంతో పాటు, కొందరు ఉగాది మరియు రంజాన్ పై చిన్న ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఈశ్వరయ్య మాట్లాడుతూ, "విద్యార్థులు అన్ని మతాల పండుగలను గౌరవించడం నేర్చుకోవాలి. ఉగాది, రంజాన్ వంటి పండుగలు మనలో ఐక్యతను పెంపొందిస్తాయి. చిన్నప్పటి నుంచే ఈ విలువలు నేర్పడం చాలా అవసరం" అని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సంస్కృతి, మతసౌహార్దం పట్ల అవగాహన పెరిగిందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఈశ్వరయ్య తో పాటు ఏ.జి.ఎం శ్రీనివాసులు, ఆర్ ఐ కిరణ్, ఏవో సురేష్, వైస్ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి అభివృద్ధిపై సుదీర్ రెడ్డి దృష్టి

**- పారిశ్రామికాభివృద్ధికి సీఎం హామీ**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా సమీక్షా సమావేశం ఉండవల్లిలోని సీఎం నివాసంలో జరిగింది. ఈ సమావేశంలో శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పాల్గొని నియోజకవర్గ అభివృద్ధి అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, కొనసాగుతున్న ప్రాజెక్టులపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. ముఖ్యంగా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేయాలని, ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పారిశ్రామికాభివృద్ధి జరిగితే యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి శ్రీకాళహస్తి అభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ప్రథమ ప్రాధాన్యత అని సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు.

# పోలవరం ఆర్ ఢ ఆర్ నిర్వాసితులకు రూ.250 కోట్లు విడుదల

**- సీఎం. చంద్రబాబునాయుడు చేతులమీదుగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కు చెక్కు అందజేత**





ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని పోలవరం ప్రాజెక్ట్ ఆర్ ఢ ఆర్ (పునరావాసం మరియు భూసేకరణ) నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 250 కోట్లు నిధులు విడుదల చేయడం అభినందనీయమని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. బుధవారం మంగళగిరిలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రూ. 250 కోట్ల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొని నిర్వాసితుల పట్ల ప్రభుత్వం చూపుతున్న చిత్తశుద్ధిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం నిర్వాసితులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ, వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పోలవరం ప్రాజెక్ట్‌కు సంబంధించిన పునరావాస కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. నిర్వాసితుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యతగా తీసుకొని, వారికి అవసరమైన సదుపాయాలు, ఆర్థిక సహాయం సమయానికి అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ నిధుల విడుదలతో నిర్వాసితులకు పెద్ద ఎత్తున ఉపశమనం లభిస్తుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, ఎమ్మెల్యే మిరియాల శిరీష, కూటమి నాయకులు పాల్గొన్నారు.
14

## వృక్ష,జంతు శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో వ్యవసాయ క్షేత్ర పర్యటన




చత్రపతి శివాజీ త్రి శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డా. ఎన్.ప్రసాద్ బాబు అధ్యక్షతన వృక్ష,జంతు శాస్త్ర విభాగముల ఆధ్వర్యంలో వ్యవసాయ క్షేత్ర పర్యటన నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపల్ డా. ఎన్.ప్రసాద్ బాబు మాట్లాడుతూ మన జీవనానికి ఎంతో ఉపయోగపడే పంటల సాగు, జంతువుల సంరక్షణ,వ్యవసాయ యంత్రాల పనితీరును ప్రత్యక్షంగా చూడవచ్చు అని దీనివల్ల విద్యార్థులకు వ్యవసాయ క్షేత్రాలపై ప్రత్యక్ష అవగాహన పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జంతుశాస్త్ర అధ్యాపకురాలు ఆర్.విజయ దీపిక మాట్లాడుతూ కే. దుర్గాప్రసాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్, రైతు యొక్క వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించడం జరిగిందని వర్మీ కంపోస్ట్‌లో నత్రజని, భాస్వరం, పొటాషియం మరియు సూక్ష్మ పోషకాలు అధికంగా ఉండి, మొక్కలకు సులభంగా అందుతాయని రసాయన ఎరువులు వాడకం తగ్గించి ఉపయోగించి ఉత్పత్తులు ఏ విధంగా చేపట్టాలో విద్యార్థులకు తెలియజేశారని అన్నారు.వృక్షశాస్త్ర అధ్యాపకురాలు సి. హెచ్. షాలిని మాట్లాడుతూ ప్రకృతి సిద్ధమైన, రసాయన రహిత వ్యవసాయ పద్ధతులు, నేల ఆరోగ్యం, మరియు జీవవైవిధ్యం గురించి తెలియజేశారు అన్నారు.ఇది విద్యార్థులకు చాలా ఉపయోగకరమని భవిష్యత్తులో రసాయనికి ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ ఉత్పత్తులు చేపట్టడానికి ఇలాంటి సదవకాశాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి. శ్రీనివాసరావు, ఐక్యూఎసి కోఆర్డినేటర్ డా. ఎం. మధు వృక్షశాస్త్ర విభాగపు విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తుల సౌకర్యార్థం విశ్రాంతి భవన నిర్మాణం

**– అటవీ శాఖ అధికారులను కోరిన గుబ్బల మంగమ్మ ఆలయ కమిటీ**



ఏలూరు జిల్లా బుట్టయిగూడెం మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ గుబ్బల మంగమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు బుధవారం అశ్వారావుపేట అటవీ శాఖ అధికారులను కలిశారు. అటవీ ప్రాంతంలో వెలసిన ఈ ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం విశ్రాంతి భవన నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరుతూ రేంజర్,డిప్యూటీ డీఎఫ్ఓ వినతి పత్రం సమర్పించారు.?ప్రస్తుతం వేసవి కాలం కావడంతో ఎండ తీవ్రత వల్ల భక్తులు క్యూ లైన్లలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వందలాది మంది భక్తులు విశ్రాంతి తీసుకోవడానికి వీలుగా నీడ కోసం భవన నిర్మాణం అత్యవసరమని కమిటీ వివరించింది. అటవీ శాఖ నుంచి సానుకూల స్పందన వస్తే త్వరలోనే నిర్మాణ పనులు చేపడతామని వారు తెలిపారు.?ఈ సమావేశంలో కోర్సవారిగూడెం సర్పంచ్ కొర్స గంగరాజు, ఆలయ కమిటీ చైర్మన్ కొర్స కన్నప్పరాజు, సభ్యులు గుజ్జు రామారావు, కుర్సం వెంకటస్వామి, వంజం ముత్యాలరావు, మన్యం పులి, బొల్లి విశ్వనాథ్ రెడ్డి, కచ్చేల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లేఅవుట్ ఉందా? అనుమతి ఉందా? లేకపోతే నష్టం మీకే!




శ్రీకాళహస్తి పట్టణంలో అనధికార లేఅవుట్లపై పురపాలక శాఖ కఠిన చర్యలు చేపట్టింది. బుధవారం పురపాలక సంఘ కమిషనర్ భవాని ప్రసాద్ ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు.ఈ సందర్భంగా పానగల్ ఆర్చి సమీపంలోని సర్వే నెం: 204లో కొంతభాగంలో అనధికారంగా ఏర్పాటు చేసిన లేఅవుట్లను గుర్తించారు. కమిషనర్ ఆదేశాల మేరకు పురపాలక సిబ్బంది వెంటనే ఆ లేఅవుట్లను తొలగించారు.ఈ విషయమై కమిషనర్ భవాని ప్రసాద్ మాట్లాడుతూ, అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేయడం లేదా భవనాలు నిర్మించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. అటువంటి ప్లాట్లు, నిర్మాణాలు అనధికారికంగా పరిగణించబడతాయని హెచ్చరించారు.పురప్రజలు ఎటువంటి ప్లాట్లు లేదా భవనాలు కొనుగోలు చేసే ముందు సంబంధిత లేఅవుట్ అనుమతులపై పురపాలక సంఘ కార్యాలయంలో వివరాలు తెలుసుకోవాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# గోకవరం సామాన్య ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కాయకల్ప





ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైనవైద్య సేవలతో పాటు, నాణ్యమైన ప్రమాణాలు,పరిశుభ్రత పాటించే ఆసుపత్రులకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందించే కార్యక్రమం లో భాగంగా గోకవరం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిని కాయకల్ప(నేషనల్ క్వాలిటీ ఎస్యు రెన్స్ సర్టిఫైడ్) బృందం సందర్శించింది. బుధవారం నాడు కేంద్ర బృందం డాక్టర్ కృష్ణ చైతన్య, శ్రీనివాసరావు, నవీనా ఆధ్వర్యంలో ఆస్పత్రిలో అందిస్తున్న సేవలను సమీక్షించారు. ఓపి విభాగం ,పేర్ల నమోదు, పరీక్షలు చేసే(కేంద్రం) యంత్రాలు, శస్త్ర చికిత్స ,గది ,పరికరాలు, ఎక్స్ రే, ఫార్మసీ విభాగాలు ,జనరల్ వార్డులు, మహిళా వార్డులు, అత్యవసర వార్డులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందిస్తున్న సేవలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరా, పారిశుధ్యం, పచ్చదనం వంటి అంశాలపై కేంద్రం కమిటీ సమీక్షించడం జరిగింది. క్షేత్ర స్థాయిలో గుర్తించిన అంశాలను నమోదు చేసుకున్నారు. ప్రమాదాలు జరగకుండా భద్రతా చర్యలు, విద్యుత్ ప్రమాదాలు సంభవించినప్పుడు అత్యవసరమైన చర్యలు, సిబ్బంది దుస్తులు, సమయపాలన పై వివరాలు నమోదు చేసుకున్నారు. రోగులతో విడివిడిగా సమావేశాలు నిర్వహించి గోకవరం ఆస్పత్రిలో అందించే సేవలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం ప్రభుత్వ ప్రధాన వైద్యురాలు డా.రామలక్ష్మి, డా.ఝాన్సీ రాణి,డా. భాగ్యశ్రీ, డా. మధు,డా. వైశాలి,హెడ్ నర్స్ విమల, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రాయవరపు శ్రీనివాసరావు, అల్లాడ అరుణ, పిట్ట అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి బాబుకు జిల్లా ప్రెస్ క్లబ్ ఆర్థిక సహాయం







డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పి.నాగ శ్రీనివాసరావు అధ్యక్షతన జిల్లా ప్రెస్ క్లబ్ సమావేశం బుధవారం అమలాపురం సర్ అర్థర్ కాటన్ జిల్లా పరిషత్ అతిథి గృహంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు డాక్టర్ కె.వి.రామారావు మాట్లాడుతూ రాబోయే రోజులలో ప్రెస్ క్లబ్ సభ్యులు తరపున చేయవలసిన సంక్షేమ సేవా కార్యక్రమాలు, పాటించవలసిన నియమ నిబంధనలు, జిల్లా ప్రెస్ క్లబ్ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై ప్రెస్ క్లబ్ సభ్యులందరూ కృషి చేయాలని సూచించారు.ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు రెడ్డి బాబు ఇటీవల గుండెపోటుకు గురై చికిత్స పొంది,ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా ఆయనకు అమలాపురం లో జిల్లా ప్రెస్ క్లబ్ తరపున ఆర్థిక సహాయాన్ని మందులు ఖర్చులకు గాను అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు జిల్లా ప్రెస్ క్లబ్ అమలాపురం తరపున సాలువతో సత్కరించి,10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రెస్ క్లబ్ సభ్యులు చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పి నాగ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ మూర్తి, గౌరవాధ్యక్షులు డాక్టర్ కె.వి.రామారావు, జాయింట్ సెక్రెటరీ దేవు మహేశ్వర రావు , ట్రెజరర్ గోకర కొండ పద్మరాజు,పోలిశెట్టి బాబులు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శ





ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం రెడ్డిగూడెం టిడిపి యువనాయకుడు బొమ్మిన కోటేశ్వరావు తండ్రి బొమ్మిన నారాయణ ఈ నెల 15వ తేదీన అనారోగ్యంతో మరణించారు. ఆ విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి కె విజయబాబు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నారాయణ మరణం కుటుంబానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థించారు. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరారు.బొమ్మిన నారాయణ సేవలను స్మరించుకుంటూ, ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ మనతో ఉంటాయని అన్నారు. వారి కుటుంబానికి టిడిపి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం ఉప సర్పంచ్ కొండపల్లి బాబు, కొత్త నాగులూరు గ్రామ పార్టీ అధ్యక్షులు గోపి శ్రీనివాసరావు , నాగులూరు బూత్ కన్వీనర్ బుద్ధి శివ , నరుకుల్లపాడు టిడిపి సీనియర్ నాయకులు కాకర్ల సువర్ణ రాజు , కొక్కిరిగడ్డ శ్యాంసుందర్ ( రూబేన్) పాల్గొని ఆ కుటుంబాన్ని పరామర్శించారు.

## కోరుకొల్లు నుండి భద్రాచలం కాలినడకన వెళ్లే భక్తులకు శుభాకాంక్షలు తెలిపిన - సిరిపురపు రాజబాబు



ప్రతి ఏడాది 'శ్రీరామనవమి' సందర్భంగా కలిదిండి మండలం, కోరుకొల్లు మరియు పరిసర గ్రామాల నుండి భక్తులు కాలినడకన భద్రాచలం చేరుకుని శ్రీరాముని దర్శనం చేసుకునే ఆనవాయితీ ఉంది. ఈ కార్యక్రమంలో భాగంగా 'పరాభవ' నామ సంవత్సర 'ఉగాది' పండుగను పురస్కరించుకొని గురువారం ఉదయం ఆయా దేవాలయాలు మరియు ఇళ్లల్లో పూజలు జరుపుకొని మధ్యాహ్నం నుండి కోరుకొల్లు గ్రామం నుంచి కాలినడకన భద్రాచలం బృందాలుగా సుమారు 1000 మందికి పైగా కోలాహాలంగా బయలుదేరుతున్నట్లు కోరుకొల్లు మాజీ సర్పంచ్ సిరిపురపు రాజబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా 'మహిళా భక్తులు' నడకదారి మార్గమధ్యలో విశ్రాంతి తీసుకునే మజిలీలలో కోలాటాన్ని వేస్తూ.. భద్రాద్రి రాముని చేరుకోవాలని ఆశయంతో కోరుకొల్లు కోలాట గురువు చన్నంశెట్టి వీర వెంకయ్య దగ్గర కోలాటం శిక్షణ తీసుకుని ఉత్సాహంగా నేడు బయలుదేరుతున్న శుభ సందర్భంగా కోరుకొల్లు మాజీ సర్పంచ్ సిరిపురపు రాజబాబు వారికి "ఉగాది శుభాకాంక్షలు" మరియు ప్రత్యేక 'అభినందనలు' తెలియజేశారు.

## ఉగాది శుభాకాంక్షలు దద్దాల



లికనిగిరి నియోజకవర్గం ప్రజలకు మరియు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలకు నియోజకవర్గ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ముందుగా శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది శు భాకాంక్షలు తెలియజేస్తున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ ఉగాది కొత్త ఆశలు,కొత్త ఆరంభాలు,కొత్త విజయాలను అందించే పవిత్ర పండుగని,తెలుగు భాష,సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యాన్ని చాటే ఈ పండుగను ఆనందంతో జరుపుకుందాం అన్నారు.ఈ శ్రీ పరాభవ నామ సంవత్సరంలో అందరి జీవితాల్లో సిరిసంపదలు, ఆయురారోగ్యాలు, శాంతి, సంతోషాలు నిండాలని భగవంతుని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.మీరు కోరుకున్న ప్రతి కల నిజం కావాలని, మీ కుటుంబం సుఖసంతోషాలతో ఎదగాలని హృదయపూర్వకంగా ఆకాంక్షించారు.

## కాకినాడ ఆర్టీసీ కాంప్లెక్స్ నందు దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం (దివ్యాంగ శక్తి) ప్రారంభించిన కాకినాడ జిల్లా కలెక్టర్ సగిలి షాన్ మోహన్ ,

**– కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు**



ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించి అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు దివ్యాంగులతో కలిసి భోజనం చేసిన కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు

## ప్రకాశం భవనంలో పటిష్ట నిఘా..



జిల్లా పరిపాలన కేంద్రమైన ప్రకాశం భవనంలో పటిష్ట నిఘా వ్యవస్థను అధికారులు ఏర్పాటు చేశారు. ఇప్పటికే వివిధ కార్యాలయాలకు వెళ్లే మార్గాలలో సిసి కెమెరాలు ఉండగా, తాజాగా ప్రాంగణంలోని కదలికలను పరిశీలించే అత్యాధునిక సిసి కెమెరాను అమర్చారు. గ్రీవెన్స్ హాలుకు వెళ్లే మార్గ ముఖద్వారంలో పెట్టిన ఈ రొటేషన్ సిసి కెమెరా ద్వారా ప్రాంగణంలోని దూర ప్రాంతంలో జరిగే కదలికలను సైతం స్పష్టంగా చూడవచ్చని డిఆర్ఓ.బి.చిన ఓబులేసు తెలిపారు.